


## 7 వ మాట

యేసయ్య నామమునకు మహిమ కలుగును గాక!

**మూలవాక్యము :- లూకా 23:46** అప్పుడు యేసు గొప్ప శబ్దముతో కేకవేసి తండ్రీ--, నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాననెను. ఆయన యీలాగు చెప్పి ప్రాణము విడిచెను .

**ప్రవచనము: కీర్తన 31:5** నా ఆత్మను నీ చేతికప్పగించుచున్నాను యెహోవా సత్యదేవా, నన్ను విమోచించువాడవు నీవే.

యేసుక్రీస్తు సిలువలో పలికిన 7 మాటలు ప్రవచానాత్మకము. ప్రవక్తలు ముందుగానే వాటిని ప్రవచించారు. యేసయ్య సిలువలో వాటిని నెరవేర్చారు. 7వ మాటను మనము ధ్యానము చేస్తున్నాము. తండ్రికి తన ఆత్మను అప్పగించుచు ఆయన ప్రాణము విడిచాడు. ఈ లోకంలో ప్రాణం విడిచే ముందు మనుష్యులు తమ వారిని పిలిచి ఆస్తులను అప్పగించడం, లేదా ఆస్థి పంపకాలు చేయడం, అప్పులను అప్పగించడం, ఏవైనా భాధ్యతలు అప్పగించడం చూస్తూనే వున్నాం. దావీదు సొలోమోనుకు శత్రువులను చంపే పనిని అప్పగించాడు. అయితే మరణ సమయంలో దేవుడు దయచేసిన ఆత్మను గురించి అప్పగించిన వారు యేసుక్రీస్తు ప్రభువుల వారు అయితే, ఆ తర్వాత స్తెఫను తన మరణ సమయంలో తండ్రికి తన ఆత్మను అప్పగించాడు. మనిషి మరణానంతరం ఆత్మ ఎక్కడికి వెళుతుందో పరిశుద్ధ గ్రంథం మనకు తెలియజేస్తుంది.

**ప్రసంగి 12:7 -** మన్నయి నది వెనుకటివలెనే మరల భూమికి చేరును, ఆత్మ దాని దయచేసిన దేవుని యొద్దకు మరల పోవును.

1. **తండ్రియైన దేవుడు మాత్రమేఆత్మను సంపూర్ణంగా కాపాడగలరు: Iథెస్స5:23-** సమాధానకర్తయగు దేవుడే మిమ్మును సంపూర్ణముగా పరిశుద్ధపరచును గాక. మీ ఆత్మయు, జీవమును శరీరమును మన ప్రభువైన యేసుక్రీస్తు రాకడయందు నిందారహితముగాను, సంపూర్ణముగాను ఉండునట్లు కాపాడబడును గాక.

తండ్రి మన ఆత్మను సంపూర్ణంగా కాపాడగలడని పై లేఖనము తెలియజేస్తుంది. ఎవరైనా దూరప్రయాణము చేయుటకు వెళ్లకముందు తమ ఇంటిని, విలువైన వస్తువలను (బంగారము, వాహనాలు) లాంటివి జాగ్రత్తగా భద్రపరచుకొని వెళతారు. లేదా వాటిని జాగ్రత్తగా కాపాడుమని వేరెవ్వరికైనా జాగ్రత్తగా కాపాడగలిగిన వారికి అప్పగిస్తారు. వారు తిరిగి వచ్చినప్పుడు వాటిని మరల తీసుకుంటారు.

అదేవిధంగా యేసుక్రీస్తు మరణించి మూడవ దినమున తిరిగి లేవాలి. ఆ మూడు దినాలు తన ఆత్మను సంపూర్ణంగా పరలోకమందున్న తండ్రి మాత్రమే కాపాడగలరు. అందుకే యేసయ్య తన ఆత్మను తండ్రికి అప్పగిస్తున్నారు.

**క్రైస్తవులకు మిక్కిలి విలువైన ఆస్థి దేవుడు ఇచ్చిన ఆత్మయే అని జ్ఞాపకం చేస్తున్నాను.**




2. **మరియు తండ్రి చేతిలో భద్రత ఉంది: యోహాను 10:28,29** నేను వాటికి నిత్యజీవమునిచ్చుచున్నాను గనుక అవి ఎన్నటికిని నశింపవు, ఎవడును వాటిని నా చేతిలోనుండి అపహ రింపడు.వాటిని నాకిచ్చిన నా తండ్రి అందరికంటె గొప్పవాడు గనుక నా తండ్రి చేతిలోనుండి యెవడును వాటిని అపహరింపలేడు.

**తండ్రి చేతిలో భద్రత ఉంది. గనుక తండ్రి ఆత్మలను సంపూర్ణంగా కాపాడగలరు. సాధారణముగా యూదులకు ప్రతి రాత్రి తమ ఆత్మలను దేవునికి అప్పగిస్తూ ప్రార్థించి నిద్రపోవడం తల్లిదండ్రులు నేర్పిస్తారు. మరియు స్తెఫను కుడా తన మరణ సమయములో తన ఆత్మను చేర్చుకొనుమని పరలోకమందు తండ్రి కుడిపార్శ్వమున నున్న యేసయ్యకు ఆత్మను అప్పగిస్తున్నాడు.**

**అ. కా. 7:59-** ప్రభువును గూర్చి మొరపెట్టుచు యేసు ప్రభువా, నా **ఆత్మను** చేర్చుకొనుమని **స్తెఫను** పలుకుచుండగా వారు అతనిని రాళ్లతో కొట్టిరి.

3. **యేసయ్య తలవంచి తన ఆత్మను అప్పగిస్తున్నారు: యోహాను 19:30** యేసు ఆ చిరక పుచ్చుకొని సమాప్తమైనదని చెప్పి **తల వంచి** ఆత్మను అప్పగించెను.

1) **యేసుక్రీస్తు ఈ భూమి మీద పుట్టినప్పుడు ఆయనకు సత్రములో స్థలము లేదు: లూకా 2:7**తన తొలిచూలు కుమారుని కని, పొత్తిగుడ్డలతో చుట్టి, సత్రములో వారికి స్థలము లేనందున ఆయనను పశువుల తొట్టిలో పరుండబెట్టెను.

2) **యేసయ్య జీవితంలో సేవ చేయుచున్నప్పుడు ఆయనకు తలవాల్చుకొనుటకు స్థలము లేదు: మత్తయి 8:20** అందుకు యేసునక్కలకు బొరియలును ఆకాశపక్షులకు నివాసములును కలవు గాని మనుష్యకుమారునికి తలవాల్చుకొనుటకైనను స్థలములేదని అతనితో చెప్పెను.

3) **ఇప్పుడు ఆయన మరణ సమయములో తలవాల్చుకొనుటకు కుడా స్థలము లేక, అవకాశము లేక తలవంచి తన ఆత్మను తండ్రికి అప్పగిస్తున్నాడు(యోహాను19:30).**

**ఎందుకు ఆయన మరణ సమయములో తలవాల్చుకొనుటకు కుడా స్థలము లేకుండా పోయింది. ఎప్పుడైనా ఆలోచించావా? నీవు, నేను చెడు తలంపులు కలిగి ఉండటాన్ని బట్టి, చెడ్డవాటిని ఊహించుచుండుటను బట్టి, చెడు ఆలోచనలు చేయుచున్న కారణాన్ని బట్టి వాటికి శిక్షగా ఆయన తల ముళ్ళకిరీటం చేత మొత్తబడింది. సిలువకు తలకు మధ్య ఉన్న ముళ్ళకిరీటం ఆయనను తలవాల్చుకొనుటకు కుడా అవకాశం లేకుండా చేసింది.**

**పాపము చేసిన సర్వమానవాళి తీర్పు దినాన తలదించుకొనకుండా ఆయన రక్తము చేత సమస్త మానవాళిని కడిగి తండ్రి ఎదుటికి తల ఎత్తుకొని రాజుల వలె వెళ్లునట్లు(యోబు31:37) చేయుట కొరకు యేసయ్య మరణము ఎదుట తల వంచాడని జ్ఞాపకము చేసుకుందాం. పరలోకములో మనకు నివాసస్థలము ఇవ్వడము కొరకు యేసయ్య స్థలము లేని వానిగా పుట్టాడు, జీవించాడు, మరణించాడు.**




**4) నీవు మరణిస్తే నీ ఆత్మ ఎక్కడికి వెళుతుంది: లూకా 16:19-30** ధనవంతుడొకడుండెను. అతడు ఊదారంగు బట్టలును సన్నపు నార వస్త్రములును ధరించుకొని ప్రతి దినము బహుగా సుఖపడుచుండువాడు.లాజరు అను ఒక దరిద్రుడుండెను. వాడు కురుపులతో నిండినవాడై ధనవంతుని యింటి వాకిట పడియుండి అతని బల్లమీద నుండి పడు రొట్టెముక్కలతో ఆకలి తీర్చుకొన గోరెను; అంతేకాక కుక్కలు వచ్చి వాని కురుపులు నాకెను. ఆ దరిద్రుడు చనిపోయి దేవదూతలచేత అబ్రాహాము రొమ్మున (ఆనుకొనుటకు) కొనిపోబడెను. ధనవంతుడు కూడ చనిపోయి పాతిపెట్టబడెను. అప్పుడతడు పాతాళములో బాధపడుచు, కన్నులెత్తి దూరమునుండి అబ్రాహామును అతని రొమ్మున (ఆనుకొనియున్న) లాజరును చూచి తండ్రివైన అబ్రాహామా, నాయందు కనికర పడి, తన ప్రేలికొనను-- నీళ్లలోముంచి నా నాలుకను చల్లార్చుటకు లాజరును పంపుము; నేను ఈ అగ్నిజ్వాలలో యాతనపడు చున్నానని కేకలువేసిచె అందుకు అబ్రాహాము - కుమారుడా, నీవు నీ జీవితకాలమందు నీకిష్టమైనట్టు సుఖము అనుభవించితివి, ఆలాగుననే లాజరు కష్టము అనుభవించెనని జ్ఞాపకము చేసికొనుము; ఇప్పుడైతే వాడు ఇక అంతేకాక ఇక్కడనుండి మీ యొద్దకు దాట గోరువారు దాటి పోజాలకుండునట్లును అక్కడి వారు మాయొద్దకు దాటి రాజాలకుండునట్లును, మాకును మీకును మధ్య మహా అగాధముంచబడియున్నద. అప్పుడతడుతండ్రీ, ఆలాగైతే నా కయిదు గురు సహోదరులున్నారు. వారును ఈ వేదనకరమైన స్థలమునకు రాకుండ వారికి సాక్ష్యమిచ్చుటకై నా తండ్రి యింటికి వాని పంపవలెనని నిన్ను వేడుకొనుచున్నా ననెను.అందుకు అబ్రాహాము-- వారియొద్ద మోషేయు ప్రవక్త లును ఉన్నారు; వారి మాటలు వినవలెనని అతనితో చెప్పగా. అతడుతండ్రివైన అబ్రాహామా, ఆలాగు అనవద్దు; మృతులలోనుండి ఒకడు వారియొద్దకు వెళ్లిన యెడల వారు మారుమనస్సు పొందుదురని చెప్పెను.

**మరియు యేసయ్య సిలువ మరణ సమయంలో ఏమేమి అప్పగించారో ధ్యానం చేద్దాం!**

1. **యేసయ్య తనను పాపులకు అప్పగించుకొనెను / సిలువకు అప్పగించుకొనెను: మత్తయి 27:15,26** జనులు కోరుకొనిన యొక ఖైదీని పండుగలో విడుదల చేయుట అధిపతికి వాడుక .అప్పుడతడు వారు కోరినట్టు బరబ్బను వారికి విడుదల చేసి, యేసును కొరడాలతో కొట్టించి సిలువవేయ నప్పగించెను
2. **కొట్టు వారికి ఆయన వీపును అప్పగించెను: యెషయా 50:6** కొట్టువారికి నా వీపును అప్పగించితిని వెండ్రుకలు పెరికివేయువారికి నా చెంపలను అప్పగించితిని ఉమ్మివేయువారికిని అవమానపరచువారికిని నా ముఖము దాచుకొనలేదు.
3. **వెంట్రుకలు పెరుకు వారికి చెంపలు అప్పగించెను: యెషయా 50:6** కొట్టువారికి నా వీపును అప్పగించితిని వెండ్రుకలు పెరికివేయువారికి నా చెంపలను అప్పగించితిని ఉమ్మివేయువారికిని అవమానపరచువారికిని నా ముఖము దాచుకొనలేదు.

4. **ఉమ్మి వేయువారికి ముఖము అప్పగించెను: యెషయా 50:6** కొట్టువారికి నా వీపును అప్పగించితిని వెండ్రుకలు పెరికివేయువారికి నా చెంపలను అప్ప గించితిని ఉమ్మివేయువారికిని అవమానపరచువారికిని నా ముఖము దాచుకొనలేదు.
5. **దున్ను వారికి దేహమును అప్పగించెను: కీర్తన 129:3** దున్నువారు నా వీపుమీద దున్నిరి వారు చాళ్లను పొడుగుగా చేసిరి.
6. **గుద్దు వారికి ముఖము అప్పగించెను: మత్తయి 26:67** అప్పుడు వారు ఆయన ముఖముమీద ఉమ్మివేసి, ఆయనను గుద్దిరి.
7. **మేకులు కొట్టుటకు కాళ్ళు, చేతులు అప్పగించెను: కీర్తన 22:16** కుక్కలు నన్ను చుట్టుకొని యున్నవి దుర్మార్గులు గుంపుకూడి నన్ను ఆవరించియున్నారువారు నా చేతులను నా పాదములను పొడిచియున్నారు.
8. **ముళ్ళ కిరీటముకై శిరస్సును అప్పగించెను: యోహాను 19:2.** సైనికులు ముండ్లతో కిరీటమును అల్లి ఆయన తలమీద పెట్టి
9. **కొరడాలతో కొట్టుటకు శరీరము అప్పగించెను: మత్తయి 27:26** అప్పుడతడు వారు కోరినట్టు బరబ్బను వారికి విడుదల చేసి, యేసును కొరడాలతో కొట్టించి సిలువవేయ నప్పగించెను.
10. **ఆయన వస్త్రములు సైనికులకు అప్పగించెను: యోహాను 19:23, 24** సైనికులు యేసును సిలువవేసిన తరువాత ఆయన వస్త్ర ములు తీసికొని, యొక్కొక్క సైనికునికి ఒక్కొక భాగము వచ్చునట్లు వాటిని నాలుగు భాగములు చేసిరి. ఆయన అంగినికూడ తీసికొని, ఆ అంగీ కుట్టులేక పైనుండి యావత్తు నేయబడినది గనుక
వారు దానిని చింపక అది ఎవనికి వచ్చునో అని దానికోసరము చీట్లు వేయుదమని యొకరితో ఒకరు చెప్పుకొనిరి. వారు నా వస్త్రములను తమలో పంచుకొని నా అంగీ కోసరము చీట్లు వేసిరి అను లేఖనము నెరవేరునట్లు ఇది జరిగెను ;ఇందుకే సైని కులు ఈలాగు చేసిరి.
11. **ఆయన ప్రక్కను బల్లెపు పోటుకై అప్పగించెను: యోహాను 19:34** సైనికులలో ఒకడు ఈటెతో ఆయన ప్రక్కను పొడిచెను, వెంటనే రక్తమును నీళ్లును కారెను.
12. **పశ్చాత్తాప పడిన దొంగకు పరలోకము (పరదైసు) ఇచ్చెను: లూకా 23:43** అందుకాయన వానితో నేడు నీవు నాతోకూడ పరదైసులో ఉందువని నిశ్చయముగా నీతో చెప్పుచున్నాననెను.
13. **సమాప్తమైనదని తండ్రికి లెక్క అప్పగించెను: యోహాను 19:30** యేసు ఆ చిరక పుచ్చుకొని సమాప్తమైనదని చెప్పి తల వంచి ఆత్మను అప్పగించెను.
14. **ఆత్మను తన తండ్రికి అప్పగించెను: లూకా 23:46** అప్పుడు యేసు గొప్ప శబ్దముతో కేకవేసి--తండ్రీ నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాననెను. ఆయన యీలాగు చెప్పి ప్రాణము విడిచెను.
15. **ముగింపు: యోహాను 10:18** ఎవడును నా ప్రాణము తీసికొనడు. నా అంతట నేనే దాని పెట్టుచున్నాను. దాని పెట్టుటకు నాకు అధికారము కలదు, దాని తిరిగి తీసికొనుటకును నాకు అధికారము కలదు నా తండ్రివలన ఈ ఆజ్ఞ పొందితిననెను.




**యేసయ్య ప్రాణము విడిచిన తర్వాత జరిగిన సంఘటనలు: మత్తయి 27:51-54** అప్పుడు దేవాలయపు తెర పైనుండి క్రింది వరకు రెండుగా చినిగెను; భూమి వణకెను; బండలు బద్ద లాయెను; సమాధులు తెరవబడెను; నిద్రించిన అనేక మంది పరిశుద్ధుల శరీరములు లేచెను. వారు సమాధు లలోనుండి బయటికి వచ్చి ఆయన లేచినతరువాత పరిశుద్ధ పట్టణములో ప్రవేశించి అనేకులకు అగపడిరి. శతాధి పతియు అతనితో కూడ యేసునకు కావలి యున్నవారును, భూకంపమును జరిగిన కార్యములన్నిటిని చూచి, మిక్కిలి భయపడినిజముగా ఈయన దేవుని కుమారుడని చెప్పు కొనిరి.

1. **దేవాలయపు తెర చినిగెను – ఈ దేహమనే దేవాలయములో దేవుడు నివశించకుండా అడ్డుగా వున్న చీకటి తెరలు, పాపపు తెరలు ఈ 7 మాటలు ధ్యానిస్తుండగా చినిగిపోవాలి.**
2. **భూమి వణకెను – ఆయన సన్నిధిలో మనము భయభక్తులతో వణకుచు జీవించే అనుభవములోనికి నేటినుంచే రావాలి.**
3. **బండలు బద్ద లాయెను – యేసయ్య మరణ వాంగ్మూలం ధ్యానిస్తుండగా బండవంటి మన హృదయాలు బద్దలు కావాలి.**
4. **సమాధులు తెరవబడెను – పైకి భక్తిగల వారివలె ఉంటూ వేషధారులుగా మనమే సమాధులు. ఈ సమాధులు తెరవబడాలి. మన మనోనేత్రములు తెరవబడి ఆయన సిలువ శ్రమలను చూద్దాం, మన మనస్సులు తెరచి యేసయ్య పలికిన 7 మాటల సారాంశాన్ని గ్రహిద్దాం, మన హృదయాలు తెరచి యేసయ్యను మన హృదయంలో ప్రభువుగా ప్రతిష్టిద్దాం.**
5. **పరిశుద్ధుల శరీరములు లేచును – బ్రదుకుచుండియు చచ్చిన వారివలె ఉన్న మనము, జీవించుచున్నామన్న పేరు కలిగి మృతులుగా ఉన్న మనము, ఆత్మీయ జీవితములో నిద్రించుచున్న మనము మృతులలో నుండి లేవవలసిన దినం నేడే అని గ్రహిద్దాం.**
6. **ఈయన నిజముగా దేవుని కుమారుడని చెప్పుకొన్నారు – మనము కూడా సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి యేసయ్య నిజముగా దైవకుమారుడని, లోకరక్షకుడని సాక్ష్యమిచ్చెదమని ఈ రోజే ఒక తీర్మానము తీసుకుని ప్రకటించడం ప్రారంభిద్దాం.**

**సృష్టికి కారణభూతుడగు యేసయ్య మరణిస్తే సృష్టి కంపించింది. తన సంతాపం తెలియజేసింది. ఆయన సృష్టి కొరకు ప్రాణం పెట్టలేదు.ఆయన తన పోలికలో సృజించుకున్న మన కొరకు ప్రాణ త్యాగం చేశారు. మరి మనం ఎలా ప్రతిస్పందిస్తున్నాం. ఈ మాటలో లెక్క అప్పగింత, ప్రవచన నెరవేర్పు ఉన్నట్లు గమనించగలము పరిశీలించుకుందాం! పరీక్షించుకుందాం! ప్రభువు సేవ కొరకు మన ప్రాణములు అర్పించడానికి మనలను మనం సిద్ధపరచుకుందాం! అలాంటి శ్రేష్టమైన జీవితం పరిశుద్ధాత్మ దేవుడు మనకందరికి దయచేయును గాక...ఆమేన్...ఆమేన్...ఆమేన్....**